A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 129 మంగళవారంనవంబర్ 28- 2023 పేజీలు 4. వేల :4 /



# కేసీఆర్‌కు అంధవిశ్వాసాలు ఎక్కువ

సచివాలయం కూల్చివేతపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ మహబూబాబాద్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అంధవిశ్వాసాలు ఎక్కువ అని దుయ్యబట్టారు. మూఢ విశ్వాసాలతో ప్రజాధనం వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా? అని ప్రశ్నించారు. తెలంగాణలో తొలిసారి బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు. అవినీతి చేసిన వారిని వదిలేది లేదని, బీఆర్ఎస్‌లోని అవినీతిపరులను తప్పకుండా జైలుకు పంపిస్తామన్నారు.



# చంద్రబాబు బెయిల్ రద్దు పై నేడు సుప్రీంలో విచారణ.

ఆంధ్ర ప్రగతి డిల్లీ నవంబర్ 27:
స్కిల్ డెవలప్‌మెంట్ కేసు లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు బెయిల్ రద్దుపై రేపు సుప్రీంకోర్టు లో విచారణ జరగనున్నది.చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. గత వారం వైసీపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. రేపు సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ విచారణకు రానున్నది.రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం రేపు విచారణ చేపట్టనున్నది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో... తమ వాదనలు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది. తాము చెప్పిన ఏ విషయాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి పిటిషన్‌లో తెలిపారు. హైకోర్టు తన పరిధి దాటి తీర్పులో ఏపీ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసిందని పిటిషనర్ తెలిపారు. సుప్రీంకోర్టు వెంటనే చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది.

# యుద్ధం మొదలైంది... ఇక వైసిపికి కౌంట్ డౌనే..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం పున: ప్రారంభమైంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాకలో పాదయాత్రను లోకేశ్ ప్రారంభించారు.భారీ సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు యాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా తాటిపాక బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడారు.. యువగళానికి తాత్కాలిక విరామం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలు నన్ను క్షమించాలని అన్నారు. యువగళం ద్వారా అన్నివర్గాల ప్రజలను కలుస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. యుద్ధమొదలైంది.. మూడు నెలల్లో సైకో జగన్ ను పిచ్చాస్పత్రికి పంపిస్తానని చెప్పారు.

**అడ్డుకుంటే దండయాత్రే ..**

ఈ గొంతు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఇచ్చిన గొంతు. దీనిని ఎవ్వరూ ఆపలేరని నారా లోకేశ్ అన్నారు. యువగళం జరగనిస్తే పాదయాత్ర.. లేకపోతే దండయాత్ర అంటూ అధికార పార్టీని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడిని చూస్తే జగన్ వణికిపోతున్నాడని, చంద్రబాబునే కాదు ఆయన తల్లి, చెల్లిని చూస్తేకూడా జగన్ భయపడుతున్నాడని లోకేశ్ అన్నాడు. బస్సు యాత్ర కాస్త తుస్ యాత్ర అయింది. జగన్ ఓడిపోయిన తరువాత ఎక్కడి వెళ్తాడు.. నాలుగో ఆప్షన్ లండన్ పిచ్చాసుపత్రికి. రుషి కొండకు గుండు కొట్టి కోట్లతో ఇల్లు కట్టుకున్నడు. జగన్ చూస్తే కటింగ్ ఫిటింగ్ మాస్టర్.. బల్లపైన బ్లూ బటన్, బల్ల కింద రెడ్ బటన్ నొక్కుతాడు. ఏ ముఖ్యమంత్రి కట్ చేయని విధంగా 100 సంక్షేమ పథకాలను జగన్ కట్ చేశాడంటూ లోకేశ్ అన్నారు.

**ఆ బాధ్యత నేను తీసుకుంటాం..**

53 రోజులు చంద్రబాబు నాయుడిని జైల్లో బంధించారు. న్యాయానికి సంకెళ్లు వేశారు. ఒక్క ఆధారంకూడా చూపించలేక పోయారని లోకేశ్ అన్నారు. నామీదకూడా సీఐడీ కేసులు పెట్టారు. భయపడలేదు, ధైర్యంగా సమాధానం ఇచ్చాను. చివరికి మా అమ్మ భవనమ్మనుకూడా వదల్లేదు. ఆ మంత్రులకు చెబుతున్న.. వారికి కౌంట్ డౌన్ మొదలైంది. మీకు భయాన్ని పరిచయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడం. మీరు ఎన్ని కేసులు పెట్టిన పరవాలేదు. అధికారంలోకి వచ్చిన తరువాత వడ్డీతో కేసులు పెట్టే బాధ్యత నేను తీసుకుంటా అంటూ నారా లోకేశ్ అన్నారు. ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి మొత్తం కక్కిస్తా.. ఆ బాధ్యత నేను తీసుకుంటా. మొత్తం వైసీపీ క్యాడర్ జైల్లోనే ఉంటుంది.

**నిధుల విడుదలకు మళ్లీ బ్రేక్**

తూర్పుగోదావరి జిల్లా అంటే ప్రేమ.. మరోపక్క భయం ఉందని లోకేశ్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఏ కార్యక్రమం చేసినా బ్రేక్ పడుతుందన్నారు. ఈ జిల్లా నుంచి ఐదుగురు మంత్రులు అయ్యారు. ఈ జిల్లాకు మీరు చేసింది ఏమిటని లోకేశ్ ప్రశ్నించారు. రాపాక వరప్రసాద్ నమ్మిన పార్టీని మోసం చేసి జగన్ పార్టీలో చేరాడు. ఐదెకరాల్లో ప్రభుత్వ సొమ్ముతో ఇల్లు కట్టుకున్నాడు. రాజోలు నియోజకవర్గంలో సజ్జల ఆధ్వర్యంలో



భూ దందా చేస్తున్నారంటూ లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజోలు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజోలు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, డ్రెయినేజీ వ్యవస్థ బాగు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులకు లోకేశ్ మూరు?డు.. రాజోలులో ఉన్నా.. రష్యాకి పారిపోయిన తీసుకొచ్చే బాధ్యత ఈ లోకేశ్ తీసుకుంటాడని అన్నారు



# ఎన్నికల ముందు జగన్ భూసంస్కరణల అస్త్రం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాల్లో భూ సంస్కరణలు ఒకటి , 20 లక్షలకు పైగా పేద ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల 54 వేల ఎకరాల భూమిపై యాజమాన్యాన్ని కల్పించి సంచలనం సృష్టించారు.ఇటీవలే జరిగిన నూజివీడులో సభలో, భూమిలేని పేదలకు భూ పంపిణీ, అసైన్డ్ భూముల లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ చేసినంతగా మరే రాష్ట్రం చేయలేదన్నారు ముఖ్యమంత్రి జగన్. ఏలూరు జిల్లాలో నవంబర్ 17న ఆయన లాంఛనంగా 2 లక్షల 74 వేల ఎకరాలకు సంబంధించి 20 ఏళ్ల భూ అసైన్‌మెంట్‌ను పూర్తి చేసుకున్న 10 లక్షల 52 వేల మంది రైతులకు హక్కు పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంతో రాష్ట్రంలోని అసైన్డ్ భూములు, గ్రామ సేవా ఇనాం భూములు మరియు భూమి కొనుగోలు పథకం) భూముల లబ్ధిదారులకు పూర్తి యాజమాన్య హక్కులను ఇచ్చేందుకు సహకరిస్తుంది. అంతే కాకుండా 42,307 మందికి 46,463 ఎకరాల అసైన్డ్ భూమిని, 1,563 గ్రామాల్లో దళితుల శ్మశాన వాటికలకు 951 ఎకరాలు కేటాయించడంతో పాటు, 9,064 ఎకరాల నదీతీర భూములకు (లంక భూములు) సంబంధించి 17,768 మందికి లీజు పట్టాలను కూడా పంపిణీ చేశారు ముఖ్యమంత్రి జగన్

ఇప్పటి వరకు స్పష్టమైన యాజమాన్య హక్కులు లేని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, పేదలు, భూమి లేనివారు మరియు మాజీ సైనికులకి ప్రభుత్వం అసైన్డ్ భూముల లబ్ధిదారులలో కొత్తగా హక్కులని కల్పిస్తూ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నూజివీడులో జరిగిన సభలో ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని నిషేధిత సెక్షన్ 22–ఎ కింద ఉంచబడిన 158,113 ఎకరాల గ్రామ సేవా ఇనాం భూములపై ??ఇక నుంచి 161,584 మంది రైతులు హక్కులు పొందుతారని తెలిపారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ నుండి ఎల్‌పిఎస్ కింద రుణాలు పొంది భూములు కొనుగోలు చేసిన 22,346 మంది రైతులు, 22,837 ఎకరాలపై ఫ్రీహోల్డ్ హక్కులు కల్పిస్తూ వారి రుణాలను కూడా మాఫీ చేస్తామని చెప్పారు.

భూపరిపాలనలో చేపట్టిన వివిధ సంస్కరణల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరిస్తూ, 10 లక్షల 75 వేల మంది రైతులు శాశ్వత హక్కు పత్రాలు పొందారని, 100 సంవత్సరాల తర్వాత వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు కింద చేపట్టిన భూ సర్వేల ద్వారా 45,000 సరిహద్దు వివాదాలను పరిష్కరించారని తెలిపారు ముఖ్యమంత్రి జగన్. మొదటి రెండు దశల్లో 17,460 గ్రామాల్లో 4,000 రీసర్వే పూర్తయి గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. గత 53 నెలల్లో, ఆంధ్ర ప్రభుత్వం చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించింది, 107,134 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చగా, 130,368 మంది గిరిజన రైతులకు అటవీ హక్కుల రికార్డు (%=శీఖీ=%) పట్టాలు ఇవ్వబడ్డాయి, 287,710 ఎకరాలకు పైగా యాజమాన్యం ఉంది.

అదేవిధంగా 26,287 మంది గిరిజనులకు దారకస్తు (డీకేటీ) పట్టాలు (టైటిల్ రైట్స్) అందజేసి, వారికి 39,272 ఎకరాలు యాజమాన్య హక్కు కల్పించారు. రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22–%ూ% నుండి షరతులతో కూడిన 33,494 ఎకరాల పట్టా భూములను తొలగించడం ద్వారా 22,042 మంది లబ్ధిదారులకు పూర్తి హక్కులు పునరుద్ధరించబడ్డాయి. రాష్ట్రంలోని భూమి సాధారణంగా వ్యవసాయ భూములు, గ్రామీణ ఆస్తులు, ఇళ్లు, ఇంటి స్థలాలు వంటి పట్టణ ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. రాష్ట్రంలోని దాదాపు అన్ని భూములకు అధికారికంగా పట్టాలు మంజూరు చేయడం వల్ల మునుపెన్నడూ లేని విధంగా భూ పరిపాలనను క్రమబద్ధీకరించారు. భూసంస్కరణల్లో ఆంధ్ర చేసినంత వేగంగా మరే రాష్ట్రం చేయలేదు, వచ్చే వేసవిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇది వ్యూహాత్మక చర్యగా పరిగణించబడుతుంది. దీని కోసం, జూలైలో ముందస్తు చర్యగా, రెడ్డి ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (బదిలీల నిషేధం) చట్టం, 1977ని సవరించాలని నిర్ణయించారు, తద్వారా 20 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ అసైన్డ్ భూములను కలిగి ఉన్న వారికి పూర్తి హక్కులు కల్పించారు. గతంలో, చట్టం ప్రకారం, భూమి లేని పేదలకు సాగు కోసం లేదా ఇంటి స్థలంగా ప్రభుత్వం కేటాయించిన భూమిని బదిలీ చేయడానికి అనుమతించబడలేదు. ప్రభుత్వం టైటిల్స్ మంజూరు చేయడం వలన స్థానిక కమ్యూనిటీలలో కొత్త గుర్తింపు కోసం వారికి హామీ ఇవ్వడంతో పాటు వారి ఆస్తులను అభివృద్ధి చేసుకోవడానికి యజమానులు రుణాలను పొందగలుగుతారు. సరైన యాజమాన్య పత్రాలు లేకుండా, ఈ పేదలు భూమిని విక్రయించలేరు, ఇది తరచుగా వారి నుండి అక్రమంగా తీసుకోబడింది.

పేదలకు భూ యాజమాన్యం అమలు చేసిన సంక్షేమం మరియు ప్రజాకర్షక చర్యలపై ఆధారపడి ఉంటుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పట్టించుకోలేదు. గత 53 నెలల్లో ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) పథకాలకు రూ. 2.4 లక్షల కోట్లు, నాన్–డిబిటి కార్యక్రమాలపై రూ. 1.7 లక్షల కోట్లు ఖర్చు చేయగా, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలకు 80 శాతం కేటాయించారు. “30 లక్షల కేటాయించిన ఇళ్ల స్థలాలు మరియు కొత్తగా సృష్టించబడిన 207,000 శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా వారు ప్రధాన వాటాను పొందారు” అని ముఖ్యమంత్రి చెప్పారు, వరుసగా రెండవసారి విజయం సాధించడానికి ఓటు బ్యాంకును పెంచుకున్నందుకు ఆశాజనకంగా ఉన్నారు.

ముఖ్యమంత్రి జగన్ యొక్క చొరవతో భూ రెవెన్యూ వ్యవస్థలో ఒక నమూనా మార్పును సూచిస్తుంది, పేద ప్రజలకు న్యాయమైన భూ పంపిణీ మరియు రైతులకు పూర్తి యాజమాన్య హక్కులను ప్రసాదించే యుగానికి నాంది పలికింది. దీర్ఘకాలంగా ఉన్న భూ వివాదాలకు ముగింపు పలికే అవకాశం ఉంది.

# మెగా కంప్లీషన్ డ్రైవ్‌తో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి.

**-నిర్దేశించిన 13,433 గృహాలను వచ్చే ఏడాది జనవరి 31 నాటికి పూర్తి కావాలి.**

**-హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్రప్రగతి నంద్యాల, నవంబర్ 27:
నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద జగనన్న లేఔట్లలో మెగా కంప్లీషన్ డ్రైవ్ క్రింద ప్రభుత్వం నిర్దేశించిన 13,433 గృహాలను వచ్చే ఏడాది జనవరి 31 నాటికి పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని విసి హాలులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెండింగులో ఉన్న అన్ని నియోజకవర్గాల ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహాలు మంజూరై బేస్మెంట్, లెంటల్, రూఫ్ స్థాయిలో ఉన్న గృహ నిర్మాణాలను మెగా కంప్లీషన్ డ్రైవ్ తో వేగవంతంగా పూర్తి చేసేందుకు హౌసింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 2713, బనగానపల్లెలో 2562, డోన్ లో 2554, నందికొట్కూరులో 1823, నంద్యాలలో 445, పాణ్యంలో 527, శ్రీశైలంలో 2809 వెరసి మొత్తం 13,433 గృహాలు వచ్చే ఏడాది జనవరి 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని రోజువారి లక్ష్యాలను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లకు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హౌసింగ్ డీఈ, ఏఈలు, ఇతర హౌసింగ్ సిబ్బంది ప్రతిరోజు జగనన్న కాలనీలను సందర్శించి లబ్ధిదారులను మోటివేట్ చేయాలన్నారు. ఆలస్యం చేస్తే నిర్మించుకున్న గృహాలకు కూడా బిల్లులు



పెండింగ్లో ఉండే ప్రమాదం ఉందని.. ఈ విషయాన్ని లబ్ధిదారుల దృష్టికి తీసుకెళ్లి గృహాలు నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతిరోజు గృహ నిర్మాణాలను స్టేజ్ కన్వర్జేషన్ దశకు తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ వీడియో సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, అన్ని మండలాల నుండి ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం.

**-క్రికెట్, కబడ్డీ ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 అంశాలలో క్రీడా పోటీలు.**

**-సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల నిర్వహణ.**

**-జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు**

ఆంధ్రప్రగతి నంద్యాల, నవంబరు 27:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరానికి నేటి నుంచి జిల్లాలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ తెలిపారు.
సోమవారం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో ఆడుదాం ఆంధ్ర లోగో, మస్కట్, బ్రౌచర్ మరియు ఆన్లైన్ ప్లేయర్స్ రిజిస్ట్రేషన్ లింక్ ను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు ఆవిష్కరించి ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించి నేటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లాలోని
అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతోందన్నారు. “ఆడుదాం ఆంధ్ర” క్రీడా పోటీలను గ్రామీణ/వార్డు, మండల, నియోజకవర్గ మరియు రాష్ట్ర స్థాయిలలో డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి 3 వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 అంశాలలో క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.
15 ఏళ్లు పైబడిన ఆసక్తి కలిగిన వారు వెబ్ సైట్, యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు 45 రోజుల పాటు 516 గ్రామ/వార్డు సచివాలయాలలో, 28 మండలాల్లో, 7 నియోజక వర్గాలలో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అన్ని స్థాయిలలో మ్యాచ్ లు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. మొదటిగా గ్రామ/వార్డు స్థాయి పోటీలు నిర్వహించబడతాయని, ఇందులో గెలుపొందిన జట్టు మండల స్థాయికి ఎంపిక కాబడతుంది, మండల స్థాయి గెలుపొందిన జట్టు నియోజకవర్గ స్థాయికి, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన జట్టు జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్టు రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతారన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీస్, మరియు పతకాలు అందచేయటం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుందన్నారు. సచివాలయం స్థాయి, మండల స్థాయిలో ఆడి గెలిచిన జట్లకు వారు ఆడిన క్రీడా కిట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో విజేతలు నియోజకవర్గ స్థాయిలో ఆడతారని చెప్పారు. నియోజకవర్గంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో నాలుగు అంశాల పోటీలలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.35వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు నగదు బహుమానం ఇస్తారన్నారు.
అలాగే జిల్లాస్థాయి విజేతలకు మొదటి బహుమతి రూ. 60 వేలు, రెండో బహుమతి రూ. 30 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
రాష్ట్రస్థాయి విజేతలకు మొదటి బహుమతి రూ. 5లక్షలు, రెండో బహుమతి రూ.3 లక్షలు, మూడో బహుమతి రూ.2లక్షలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. బ్యాడ్మింటన్ లో నియోజకవర్గ స్థాయి విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో



బహుమతి రూ.10 వేలు, మూడో బహుమతి రూ. 5 వేలు బహుమానం ఇస్తారు.
బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి విజేతలకు మొదటి బహుమతి 15వేలు, రెండో బహుమతి 20 వేలు, మూడో బహుమతి 10వేలు. అలాగే రాష్ట్రస్థాయి విజేతలకు మొదటి బహుమతి రూ. 2లక్షలు, రెండో బహుమతి రూ. 1 లక్ష రూపాయలు, మూడో బహుమతి రూ.50 వేలు ఇస్తారని చెప్పారు.
15 సంవత్సరాల వయసు పైబడిన పురుషులు మరియు మహిళలు మీకు సమీపంలో ఉన్న సచివాలయంలో నమోదు చేసుకొవచ్చున్నారు. మరియు ఆన్ లైన్ ద్వారా %ట్రీజూం://ఖుఎబ-ఖుఎఖఅఎట్రతీఖ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/శ్రీశీస్త్రఱఅ% చేసుకోవచ్చున్నారు. రిజిస్టర్ కోసం 1902 నంబర్ కి కాల్ చేయవచ్చున్నారు.
జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడానికి వివిధ శాఖలను సమన్వయం చేస్తున్నామన్నారు. ఇందులో ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ పిఈటిలు, రవాణా శాఖ, సివిల్ సప్లై తదితర శాఖలు వారి సిబ్బంది క్రీడల్లో సమన్వయం చేస్తారని చెప్పారు.

# ఓటర్ల జాబితాలోని సవరణలకు పక్కా రికార్డులు నిర్వహించండి.

**-పారదర్శకతతో ఓటర్ల జాబితా సిద్ధం చేయండి.**

**-ఎలక్టోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి.**

ఆంధ్రప్రగతి నంద్యాల, నవంబర్ 27:
ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులకు సంబంధించి పక్కా రికార్డులు నిర్వహించాలని ఎలక్టోరల్ అబ్జర్వర్, ఏపియంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో కలిసి ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎలక్టోరల్ అబ్జర్వర్, ఏపియంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణలకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పక్కా రికార్డులు నిర్వహించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పక వంద శాతం పాటిస్తూ ప్రొసీజర్ ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ల జాబితాలో కరెక్టే ఉన్నప్పటికీ ప్రొసీజర్ ఫాలో కాకపోవడం వల్ల ఇటీవలే ఇద్దరు అధికారులను కూడా సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. రోల్ అబ్జర్వర్ గా తాను రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ, ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో మొదటి సమావేశం నిర్వహిస్తున్నానని వచ్చే సమావేశాలలో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలిస్తానన్నారు. వచ్చిన క్లెయిమ్స్ అన్నింటిని పెండింగ్ లో పెట్టుకోకుండా ఎప్పటికప్పుడు ప్రొసీజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో నమోదుకు సంబంధించి 100, తొలగింపులకు సంబంధించి 100, చేర్పులు మార్పులకు సంబంధించి 50 క్లెయిమ్స్ ను ర్యాండముగా తనిఖీ చేస్తానన్నారు. ప్రొసీజర్ ఫాలో కాకుండ పక్కా డాక్యుమెంటేషన్ లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఎలాంటి చిన్న తప్పులు జరిగినా ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంటుందని... ఈ మేరకు సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారదర్శకమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తొలగింపులు, నమోదుపై సాధారణ రీతిలో నోటి మాటగా కాకుండా నిర్దిష్టమైన ఆధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదులు అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తప్పుడు సమాచారం, ఫిర్యాదులు అందిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం సంబంధిత వ్యక్తులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. డెత్ ఓటర్స్ ఉంటే.... సంబంధిత వ్యక్తుల సమాచారం ఇస్తే పంచనామా నిర్వహించి డెత్ ఓటర్స్ ను ఓటర్ల జాబితా నుండి తొలగిస్తామన్నారు.
అంతకుముందు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా జనాభా, ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్లు, ఈపీ రేషియో, జెండర్ రేషియో 18-19 సంవత్సరాల యువ ఓటర్లు, పిడబ్ల్యుడి ఓటర్స్ తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ కు వివరించారు.
వైయస్సార్ సిపి పార్టీ తరఫున అమృతరాజ్, తెలుగుదేశం పార్టీ తరఫున శివరామిరెడ్డి, సిపిఎం పార్టీ తరపున నరసింహ, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ తదితరులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో డెత్ ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల తొలగింపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాంటి వివరాలు ఉంటే ఆధారాలతో నివేదిక ఇవ్వాలని అబ్జర్వర్ పార్టీ ప్రతినిధులను సూచించారు.




## సలీం నగర్ 35వ వార్డులో 1కోటి 52లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి.

**- ఒక కోటి 14 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం**

**- 38 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు డ్రైన్ లు ప్రారంభం**

**- వార్డు పరిధిలో ఇప్పటికి నాలుగున్నర కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు పూర్తి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:
ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానంగా పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నంద్యాల పట్టణం 35వ వార్డు సలీం నగర్ నందు నూతనంగా కోటి 14 లక్షల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను సోమవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ సలహాదారుడు అభిబుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, శిల్ప మహిళా సాగర్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి ప్రారంభించారు. అలాగే 38 లక్షలతో నూతన సీసీ రోడ్డు, డ్రైన్లు, కల్వర్ట్స్ లను ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషా వలి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి, కౌన్సిలర్ భాషిద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ పాల్గొన్నారు. నూతన అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 35 వేల నుండి 45 వేల మంది ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గాను పట్టణాలలో అర్బన్ హెల్త్ సెంటర్లను గ్రామాలలో వివిధ రకాల వైద్య సేవలను, వైద్యశాలలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా నంద్యాల పట్టణంలోని సలీం నగర్ ప్రాంతంలో ఒక కోటి 14 లక్షల వ్యయంతో నూతన అర్బన్ హెల్సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అర్బన్ సెంటర్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా స్థానిక ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలను అందుకునేందుకు శ్రమించాల్సిన అవసరం లేకుండా సమీప ప్రాంతంలో అన్ని వైద్య సదుపాయాలను కల్పిస్తూ అర్బన్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ అర్బన్ సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పట్టణంలోని 35వ వార్డులో దాదాపు 4కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపేందుకు సంతోషిస్తున్నామన్నారు. సలీం నగర్ ప్రాంతంలో అత్యధికంగా పేదవారు నివసించే ప్రాంతమని వీరందరికీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్, బ్రిడ్జి, సిసి రోడ్లు, డ్రైనేజీలు కల్వర్టు లను నిర్మించడం జరిగిందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. నంద్యాల నియోజకవర్గం తరఫున ప్రత్యేకంగా 35 వ వార్డు ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, , రాష్ట్ర దృశ్యకళలా డైరెక్టర్ సునీత అమృతరాజ్ ,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం ,పున్న శేషయ్య ,జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, వార్డు వైసిపి నాయకులు పైలట్ ,కార్పెంటర్ మౌలాలి,స్థానిక సచివాలయ ఉద్యోగులు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ కళాశాలల “గోల్ మాల్ “ పై విచారణ జరపాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:
నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ బీఈడీ కళాశాలల విద్యార్థులకు బ్లాక్ టీచింగ్ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించుకోవడానికి విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇచ్చారనీ , అయితే ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో నంద్యాల జిల్లాలోని కొంతమంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు) కుమ్మక్కై ఎటువంటి బ్లాక్ టీచింగ్ నిర్వహించకపోయినా , ప్రాక్టికల్స్ జరపకపోయినా జరిపినట్లు నివేదికలు ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారనీ రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ నేతలు రామినేని రాజునాయుడు , బందెల ఓబులేసు , షేక్ రియాజ్ , అబ్దుల్ ఖాదర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు నంద్యాలలోని స్థానిక జేఏసీ కార్యాలయంలో రాజునాయుడు , ఓబులేసు , రియాజ్ , ఖాదర్ మాట్లాడుతూ



మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ సమస్యపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి , ఇలాంటి తప్పిదాలకు పాల్పడిన కొంతమంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు) లపై చర్యలు తీసుకొని , అందుకు భాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే నంద్యాల జిల్లాలోని ప్రైవేట్ బీఈడీ కాలేజీలపై విచారణ జరిపి , విద్యార్థులకు న్యాయం చేసి , యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు

ఆంధ్ర ప్రగతి

మంగళవారం నవంబర్ 28- 2023

# బీసీ మహిళలు కురువ సుగుణమ్మ మరియు లక్ష్మీ లకు వెంటనే న్యాయం చేయాలి.

**-కమ్మ వెంకటేశ్వర్లు, అల్లుడు డీఎస్పీ యుగంధర్ బాబు మోసాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 27:
బీసీ మహిళలు కురువ సుగుణమ్మ మరియు లక్ష్మీలకు వెంటనే న్యాయం చేయాలని కమ్మ వెంకటేశ్వర్లు అతని అల్లుడు డి.ఎస్.పి యుగంధర్ బాబు మోసాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం న్యాయం జరిగేంతవరకు ఆపేది లేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు నందలి స్థానిక కలెక్టరు కార్యాలయం ముందు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో కురువ సుగుణమ్మ మరియు లక్ష్మీలకు న్యాయం చేయాలని చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుల ప్రజా విద్యార్థి యువజన మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పట్నం రాజేశ్వరి ఎం.కె రంగస్వామి, శేషఫణి, సిపిఐ నాయకులు జగన్నాథం, మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి , నాయకంటి జయన్న , సంచార జాతుల ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి, సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది శ్రీనివాసులు, కుళ్లాయప్ప, రవికుమార్, భరత్ కుమార్ ఆచారి, బత్తిన కిరణ్ కుమార్, యాట ఓబులేషు, ఎరుకలి రాజు, కురువ సంఘం నాయకులు శ్రీనివాసులు, కె.సి.నాగన్న, మహానంది, న్యాయవాది లక్ష్మన్న ఎమ్మార్పీఎస్ నాయకులు కిరణ్ కుమార్ మాదిగ, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ డీఎస్పీ స్థాయి అధికారి అయి ఉండి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరైనది కాదని




వ్యాపారం ముసుగులో డిఎస్పి యుగంధర్ బాబు అతని మామ వెంకటేశ్వర్లు కలసి సుగుణమ్మను మరియు లక్ష్మీలను మోసం చేసి దాదాపు కోటి రూపాయలు దండుకోవడం ఎంతవరకు సమంజసం అని జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆమె ప్రశ్నించారు. భూమి కొనుగోలు పేరుతో మహిళలను మోసం చేసి కోట్ల రూపాయలు నష్టం చేసినటువంటి మామ అల్లుళ్ళ దౌర్జన్యాన్ని, మోసాన్ని, కుట్రలను కుల ప్రజా మహిళా సంఘాలు ఎండగడుతుంటే జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని ఆమె అన్నారు. అనంతరం బిసి జనసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేషఫణి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత సమస్య కాదని బీసీ మహిళల ఆత్మగౌరవ సమస్యని వెనుకబడిన వర్గాల మహిళలను ఆధిపత్య కులాలకు చెందినటువంటి కమ్మ వెంకటేశ్వర్లు అతని అల్లుడు డిఎస్పి యుగంధర్ బాబుల ధన అహంకారానికి కుల అహంకారానికి బిసి మహిళలు బలైన సంఘటనకు నిదర్శనమని ఆయన అన్నారు. ఆధిపత్య కులాల పెత్తనాన్ని మోసాన్ని సహించే రోజులు పోయాయని వెంకటేశ్వర్లు అతని అల్లుడు డిఎస్పి యుగంధర్ బాబు తెలుసుకోవాలని ఆయన అన్నారు. కురువ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కె. రంగస్వామి మాట్లాడుతూ కురువ సుగుణమ్మకు ఇవ్వాల్సినటువంటి 62 లక్షల రూపాయలను వడ్డీతో సహా వెంకటేశ్వర్లు తక్షణమే చెల్లించాలని ఆయన అన్నారు. సిపిఐ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ డిఎస్పి యుగంధర్ బాబు తన మామ వెంకటేశ్వర్లకు చెప్పి బాధిత మహిళలకు న్యాయం చేయాలని లేని పక్షంలో యుగంధర్ బాబు ఇంటి ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు కురువ సుగుణమ్మ లక్ష్మీ మరియు పర్ల గ్రామ ప్రజలు మహిళా ఐక్య వేదిక సభ్యులు, కురువ సంఘం నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లు అరెస్టు.

**-సుమారు 24 తులాల బంగారు, మోటార్ సైకిల్ స్వాధీనం. -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:
1). రాత్నవతు మోహన్ నాయక్, అలియాస్ కిషోర్ నాయక్ వయసు 24 సంవత్సరాలు, తండ్రి పేరు భూపాల్ నాయక్, నాగర్ కర్నూల్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
2. పేసుకారి శ్రీకాంత్, వయసు 24 సంవత్సరాలు, తండ్రి పేరు పి. రాజశేఖర్, నాగర్ కర్నూల్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
3. అన్సార్ అలీ ఏ బప్పి, వయస్సు 34 సంవత్సరాలు నాగర్ కర్నూల్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం,
అతని వద్ద నుండి సుమారు 24 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనపరచుకోవడం జరిగినది.
అరెస్ట్ చేసిన స్థలం: ఈ దినం అనగా 27.11.2023 వ తేదీన ఉదయము బానుముక్కల టర్నింగ్ వద్ద
స్వాదీనము చేసుకున్న సొత్తు వివరాలు:
1.సుమారు 24 తులాల బంగారు ఆభరణాలు,
2. నే రాలకు ఉపయోగించిన మోటార్ సైకిల్ స్వాధీనం.
3. హెల్మెట్ ,
4 మాస్క్ 5.
క్యాప్
వీరి యొక్క నేరం చేయు విధానము మరియు నేర చరిత్ర
నేరానికి వెళ్లేటప్పుడు వారి మోటార్ సైకిల్ యొక్క నెంబర్ ప్లేట్ తేసివెయ్యడం. ముందు బండి నడిపే వ్యక్తి హెల్మెంట్ పెట్టుకొని, బైక్ డ్రైవ్ చేస్తూ వెనకాల కూర్చున్న ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకొని, తల పై క్యాప్ పెట్టుకొని మరియు సీసీ కెమెరాలలో డ్రస్సు రకాలు తెలియకుండా ఉండడానికి ప్యాంటు మీద, ప్యాంటు, షర్టు మీద, షర్టు వేసి నేరం చేసిన తరువాత వారు వేసుకున్న డ్రస్సు తీసి బ్యాగులో పెట్టుకొని మరొక నేరం చేస్తారు.
పై విధముగా ఒంటరిగా నడిచివెల్లుతున్న మహిళల



మెడలలోనుండి వారి యొక్క బంగారు ఆభరణాలు వేనుకాల కూర్చున్న వ్యక్తి లాగి తెంపి అక్కడినుండి వారి యొక్క మోటార్ సైకిల్ పై పారిపోతారు.
నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ లో 04 కేసులు
కర్నూలు జిల్లాలో 04 కేసులు
తెలంగాణ రాష్ట్రం 02 కేసులు
మొత్తం 10 కేసులు
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ లో ఒంటరిగా పోవుచున్న మహిళల మెడలలోని, బంగారు చైన్ లను లాక్కొని పోవు దొంగల గురించి ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీఆత్మకూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆత్మకూరు సి.ఐ. కె. నాగభూషణ్, నందికొట్కూర్ రూరల్ సి ఐ విజయ్ భాస్కర్, నందికొట్కూర్ అర్బన్ సి ఐ ప్రకాష్ , ఆత్మకూరు ఎస్సై శ్రీ డి.వి నారాయణ రెడ్డి, పాములపాడు ఎస్సై జి. అశోక్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక టీముగా ఏర్పడి, చైన్ స్నాచర్ల పై నిఘా పెట్టడం జరిగింది.
ఈ దినం అనగా 27.11.2023 వ తేదీన ఉదయము బానుముక్కుల టర్నింగ్ వద్ద కింద తెలుపబడిన ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లను చాకచక్యంగా పట్టుకొని, వారి వద్ద నుండి సుమారు 24 తులాల బంగారు ఆభరణాలను,ఒక మోటార్ సైకిల్ ను, స్వాధీనపరచుకొవడం జరిగింది.
తదుపరి వారి నేర వాంగ్మూలం మేరకు నాగర్ కర్నూల్ టౌన్ లోని బంగారంను మెరుగుపరచు వ్యక్తి అయిన అన్సార్ అలీ ఏ బప్పి, వయస్సు 34 సంవత్సరాలు నాగర్ కర్నూల్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను అతని వద్ద నుండి సుమారు 24 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనపరచుకోవడం జరిగినది.
పై ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్నందుకుగాను, నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి ఐ.పి.ఎస్ ఆత్మకూరు సి.ఐ, నందికొట్కూరు అర్బన్ మరియు రూరల్ సి ఐను, ఎస్.ఐ ఆత్మకూర్, ఎస్.ఐ పాములపాడును మరియు వారి యొక్క టీమును ప్రత్యేకంగా అభినందించినారు

# ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

**- మాజీ కో ఆప్షన్ సభ్యులు అష్రాఫ్ అలీ మాజీ సర్పంచ్ రాచయ్య**

(కోహీర్ ౼
రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకొంటమని స్పష్టమైన హామీ ఇచ్చినందున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ బ్యాగారి రచయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం కోహీర్ మండల కేంద్రంలోని ఒక హోటల్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అష్రాఫ్ అలి, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ రచయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడుస్తున్నా హామీల అమలులో విఫలం అయ్యారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళ గ్రూపులకు వడ్డీలేని రుణాలు అందిస్తామని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ అందిస్తామని, నిరుద్యోగ విద్యార్థి విద్యార్థులకు నెలకు 4 వెయ్యిల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగినందున ప్రతి ఒక్కరు నవంబర్ 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ ని గెలిపించాలని అష్రాఫ్ అలీ, రచయ్యలు కొరరు. కార్యక్రమంలో బిలాల్ పూర్ సహకార బ్యాంక్ చైర్మన్ సయ్యద్ రియజుద్దీన్, మాజీ



మండల కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ అష్రాఫ్ అలీ, మొహమ్మద్ గొట్టిగర్ పల్లి, నాయకులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న.

**-ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:
గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వెల్లువలా కొనసాగుతున్నాయని నంద్యాల శాసనసభ సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు రైతు నగరంలో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 183 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఈ నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన లబ్ధిదారునికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసి ఆర్థికభరోసా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కొనియాడారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు పాలనను చేరువ చేశారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి జన్మభూమి కమిటీలు నేడు లేవని దళారులు, అవినీతి లేని పాలనను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, సేద్యం రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిస, వైస్ చైర్మన్ పామ్ షావలి, వార్డు వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎం కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాల వెంకట శ్రీను, వెంకటేశ్వర రెడ్డి, శివాజీ శ్రీను, రమేష్, మధు గోపాల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి ,భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు అనిల్ అమృతరాజ్, రహంతుల్లా ,మారియు మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.




# విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**-విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 27:
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గాజులపల్లె నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి యందు 11 మీటర్ పోల్స్ రోడ్డు క్రాసింగ్ పని జరుగుతుందని, విద్యుత్ సప్లై ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సప్లై ఉండదని,విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.



# కొల్లాపూర్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్కకి సంఘీభావం.



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 27:
కొల్లాపూర్ స్వతంత్ర ఎమ్మెల్యేఅభ్యర్థి బర్రెలక్క కొల్లాపూర్ దగ్గర కుడికల్ గ్రామంలో ప్రచారం చేస్తుండగా ఎంవీఆర్పీఎస్ నేతలు సోమవారం ఆమెను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న, గాజులపల్లె రాష్ట్ర సహాయ కార్యదర్శి జయరామ్ మాట్లాడుతూ పేదింటి నిరుద్యోగ యువతి తను ఎమ్మెల్యే గా పోటీ చెయ్యటం ద్వారా ఈ ప్రపంచంలోని, మేధావులను తనవైపు తిప్పుకొని, దేశంలోని తెలుగు రాష్ట్రాల మీడియాను తనవైపుకు సూచేలా చేసుకున్న స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మీనిగ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**-ఎంపీడీవో శివ నాగజ్యోతి**

టీ మీడియా, నవంబర్ 27, మహానంది:
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని సచివాలయం యందు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో శివ నాగజ్యోతి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డు అవిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారన్నారు. అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




# దళిత జాతీ అనేక ఏళ్ళుగా వెనుకబడింది

ఆందోల్)
ఆందోల్ నియోజకవర్గంలో.దళిత జాతీ అనేక ఏళ్ళుగా వెనుకబడిందని, కాంగ్రెస్ ను నమ్మితే మోసపోతార%శీ%టూ టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ పై ఫైర్ అయ్యారు. అందోల్ లో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల గురించి ప్రజలు ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉప ముఖ్యమంత్రిగా పదవిలో ఉండి దామోదర్ ఆనాడు ఏం చేసిండని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వనప్పుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. క్రాంతి కిరణ్ లోకల్ కాబట్టి మీతో కలిసి ఉంటున్నాడు అన్నారు.క్రాంతి గెలుపు ఖాయమని కెసిఆర్ తెలిపారు.

# సమంత బ్రేక్‌తో బుట్టబొమ్మకి ఓ ఆఫర్



తక్కువ సమయంలోనే ఎక్కువ మంది స్టార్ హీరోలకు జోడీగా నటించి అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. టాలీవుడ్ లో చిన్న సినిమాలతో ఎంట్రీ ఇచ్చి కెరీర్ ఆరంభంలో పెద్దగా సక్సెస్ లను దక్కించుకోలేక పోయిన పూజా హెగ్డే ఎప్పుడైతే అల్లు అర్జున్ కి జోడీగా డీజే టిల్లు సినిమాలో నటించిందో అప్పటి నుంచి స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. తక్కువ సమయంలోనే ఎక్కువ మంది స్టార్ హీరోలకు జోడీగా నటించి అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఒకానొక సమయంలో వరుసగా పెద్ద హీరోల సినిమాలు కమిట్ అవ్వడం తో కొందరు హీరోలకు డేట్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు ఒక్క సినిమా ఆఫర్ కూడా చేతిలో లేని పరిస్థితికి పూజా హెగ్డే వచ్చింది. గుంటూరు కారం, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలతో పాటు రెండు హిందీ సినిమాల్లో కూడా నటించే అవకాశం దక్కినట్లే దక్కి మిస్ అయ్యింది. పూజా హెగ్డే కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా నానికి జోడీగా సరిపోద శనివారం సినిమాలో ఎంపిక చేస్తారట అనే ప్రచారం జరిగింది. అయితే ఆ సినిమాలో నానికి జోడీగా ప్రియాంక అరుల్ మోహన్ ను ఎంపిక చేయడంతో బుట్టబొమ్మ పూజా హెగ్డేకి మళ్లీ నిరాశే మిగిలింది. మొత్తానికి పూజా హెగ్డే కి అక్కడ ఇక్కడ ఎక్కడ కూడా ఆఫర్లు లేక పోవడంతో సోషల్ మీడియాతో బిజీ అయింది. ఇలాంటి సమయంలో పూజా హెగ్డే కి తెలుగు లో ఓ ఆఫర్ తలుపు తట్టిందనే వార్తలు వస్తున్నాయి. సిద్దు జొన్నలగడ్డ హీరోగా నందిని రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రాబోతుందని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి అయింది. కీలక పాత్రలో సమంత ను తీసుకోవడం జరిగింది. కథ నచ్చడంతో పాటు నందిని రెడ్డి తో ఉన్న సన్నిహిత్యంతో సమంత నటించేందుకు ఓకే చెప్పింది. సమంత పలు కారణాల వల్ల ఏడాది బ్రేక్ తీసుకున్న విషయం తెల్సిందే. దాంతో ఆమె వచ్చిన తర్వాత సిద్దు, నందిని రెడ్డి సినిమా ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ సమంత వచ్చే వరకు వెయిట్ చేయకుండా.. ఆమె ప్లేస్ లో బుట్టబొమ్మ పూజా హెగ్డే తో లాంగించేయాలని నందిని రెడ్డి నిర్ణయించుకున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవల సిద్దు, నందిని రెడ్డి కాంబో మూవీ నిర్మాత మారాడు. ప్రాజెక్ట్ చేతులు మారడంతో పాటు హీరోయిన్ కూడా మారిందని ప్రచారం జరుగుతోంది. నిర్మాత మరియు హీరోయిన్ మారడంతో వెంటనే ఈ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. సిద్దు టిల్లు స్క్వేర్ విడుదల అవ్వడమే ఆలస్యం నందిని రెడ్డి మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయట. నిర్మాత, హీరోయిన్ విషయంలో నందిని రెడ్డి క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.



# చీరందంలో షనా షేక్ వైబ్రేషన్స్!


బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా షనా షేక్ సుపరిచితమే. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ 'దంగల్' సినిమాతో దేశమంతా ఫేమస్ అయింది. ఆ ఒక్క పాత్ర ఫాతిమా బాలీవుడ్ కెరీర్ నే మార్చేసింది. గీతా ఫోగాట్ పాత్రలో అమ్మడు అభినయించిన తీరు గొప్ప పేరును తీసుకొచ్చింది. ఆ పాత్రలో ఫాతిమా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఎన్నో ప్రశంసలు తెచ్చి పెట్టింది. ఆ సినిమా తర్వాత నటిగా బిజీ అయింది.

అంతకుముందు మెయిన్ లీడ్స్ లో కొన్ని సినిమాలు చేసినా..ఏ సినిమా తీసుకురాని గుర్తింపు దంగల్ తీసుకొచ్చింది. ఆ రకంగా ఫాతిమ కెరీర్ లో దంగల్ ఓ గొప్ప చిత్రంగా నిలిచిపోయింది. ఇప్పటికీ అదే క్రేజ్ తో అవకాశాలు అందుకుంటుంది. కానీ ఆ రేంజ్ సక్సెస్ మాత్రం రావడం లేదు. 'థగ్స్ ఆఫ్ హిందుస్తాన్' ..'లుడో'.. 'సురాజ్ పే మంగల్ బారీ'.. 'అజీబ్ దస్తాన్స్'..'థార్'..'ధక్ ధక్' లాంటి సినిమాలు చేసినా దంగల్ ని కనీసం టచ్ కూడా చేయలేకపోయాయి.

ఇక వీటన్నింకటే ముందే టాలీవుడ్ లో 'నువ్వు నేను ఒకటవుదాం' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమా సక్సెస్ అయి తెలుగులో అవకాశాలు వచ్చి ఉంటే ఇక్కడే ఉండేదేమో. కానీ అలా జరగలేదు కాబట్టే అటుపై 'దంగల్' లో ఛాన్స్ అందుకుంది. ఈ అమ్మడు సోషల్ మీడియాలో పెద్దగా యాక్టివ్ గా ఉండదు. అప్పుడప్పుడు ఫోటోలు పోస్ట్ చేసినా పద్దతైన ఫోటోలతోనే మెప్పించే ప్రయత్నం చేస్తుంది. అమ్మడు గ్లామర్ షోకి దూరంగా ఉంటుంది. చాలా రేర్ గానే స్కిన్ షో చేస్తుంది. తాజాగా ఫాతిమా ఓ న్యూలుక్ తో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా క్లోజ్ షాట్ లో చీరందంలో ఆకర్షిస్తుంది. మార్వాడీ బ్యూటీ లా ముస్తాబైన వైనం ఆకట్టుకుంటుంది. గోల్డ్ కలర్ సారీ..మ్యాచింగ్ షోల్డెర్ లెజ్ బ్లౌజు సొగసైన ఫోజులిచ్చింది. ఇక చెవులకు ఎంపిక చేసుకున్న బులకాలు మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. నెటి జనులు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. త్వరలో అమ్మడు 'షామ్ బహదూర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కాంతార ప్రీక్వెల్ టీజర్.. ఈసారి అంతకుమించి..

ఈ ఫస్ట్ లుక్ లో రిషబ్ శెట్టి లుక్, గెటప్ అందర్నీ షాక్ కి గురి చేసింది. దానికి తోడూ బీజీయం గూస్ బంప్స్ తెప్పించింది. కన్నడ హీరో రిషబ్ శెట్టి నటించి, దర్శకత్వం వహించిన 'కాంతార' సినిమా ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. గత ఏడాది విడుదలైన ఈ చిత్రం కన్నడలో భారీ హిట్ అవడంతో ఆ తర్వాత కొన్ని రోజులకు తెలుగు, హిందీ సహా మరికొన్ని భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేశారు. దీంతో ఎవరు ఊహించని విధంగా తెలుగు రాష్ట్రాలతో పాటు విడుదలైన అన్ని భాషల్లో కాంతార బ్లాక్ బస్టర్ హిట్ అయింది. భారీ కలెక్షన్స్ అందుకోవడంతోపాటు సినీ ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. కేజీఎఫ్ తర్వాత ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ లవర్స్ ని కన్నడ ఇండస్ట్రీ వైపు చూసేలా చేసింది. అలాంటి ఈ సినిమాకు ఇప్పుడు ప్రీక్వెల్ రాబోతోంది. 'కాంతార– ఏ లెజెండ్ చాప్టర్ 1' అనే టైటిల్ తో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ టీజర్ ను నేడు రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ లో రిషబ్ శెట్టి లుక్, గెటప్ అందర్నీ షాక్ కి గురి చేసింది. దానికి తోడూ బీజీయం గూస్ బంప్స్ తెప్పించింది. కండలు తిరిగిన దేహంతో, శరీరం పై రక్తపు మరకలు, మెడలో రుద్రాక్షలు, చేతిలో త్రిశూలం, పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో చిన్నపాటి అఘోరా లాగా టీజర్ లో కనిపించి అందర్నీ సర్ప్రైజ్ చేశాడు రిషబ్ శెట్టి. కదంబల జన్మించిన ఓ లెజెండ్ కథ ఇది అంటూ ఫస్ట్ లుక్ టీజర్ లో మేకర్స్ పేర్కొన్నారు. తాజాగా రిలీజ్ అయిన ఈ ఫస్ట్ లుక్ టీజర్ నెట్టింట వైరల్ గా మారింది. ఆ విషయంలో అసలు టెన్షన్ లేదట కాంతార మూవీలో శివ(రిషబ్ శెట్టి) కథని చూపించారు. అయితే ఈ ప్రీక్వెల్ లో మాత్రం అతడి తండ్రి కథను చూపించనున్నట్లు తెలుస్తోంది. కాంతార మూవీ లో రిషబ్ శెట్టి తండ్రి, కొడుకులు గా డ్యూయల్ రోల్ చేశారు. కాంతార మూవీలో చూపించిన దాని కంటే కంటే ముందు ఏం జరిగిందనే దాని గురించి 'కాంతార చాప్టర్–1 లో చూపించబోతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన టీజర్ లో రిషబ్ శెట్టి గెటప్ తండ్రి పాత్రకు సంబంధించింది అయ్యుంటుందని కొందరు నెటిజన్స్ అభిప్రాయపడుతున్నారు. కాంతార మూవీని డైరెక్ట్ చేసిన రిషబ్ శెట్టి మరోసారి ఈ ప్రీక్వెల్ ని తెరకెక్కిస్తున్నారు. హొంబలే ఫిలింస్ పతాకం పై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ తో పాటు తెలుగు, హిందీ, తమిళ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు




# రెడ్ హాట్ అందంతో రకుల్



గా ఇలా రెడ్ హాట్ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ కుర్రకారును కవ్విస్తూ అందంగా కనిపించింది. దాంతో ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కెరటం సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. మొదటి సినిమా తో పెద్దగా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. కానీ ఆ తర్వాత దక్కిన ఆఫర్లు మరియు హిట్స్ కారణంగా తక్కువ సమయంలోనే స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోల అందరితో కూడా సినిమాలు చేసిన ఘనత ఈ అమ్మడికి దక్కింది. తక్కువ సమయంలో ఎక్కువ మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ అమ్మడు అంతే తక్కువ సమయంలో సినిమా ఇండస్ట్రీ నుంచి కనిపించకుండా పోయింది. తెలుగు సినిమాల్లో కనిపించకున్నా కూడా సోషల్ మీడియాలో ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ఇలా రెడ్ హాట్ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ కుర్రకారును కవ్విస్తూ అందంగా కనిపించింది. దాంతో ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సౌత్ లో పెద్దగా ఆఫర్లు లేకపోయినా బాలీవుడ్ లో వరుస సినిమా ఛాన్స్ లు వచ్చాయి అనుకున్న ఈ అమ్మడికి ఆ ఆనందం కూడా మూడు నాళ్ళ ముచ్చటే అయింది. తక్కువ సమయంలో అక్కడ కూడా ఆఫర్లు తగ్గాయి. దాంతో ఇలా హాట్ ఫోటో షూట్స్ తో మళ్లీ జనాల్లో నిలిచేందుకు, ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది

# సౌత్ క్రేజీ బ్యూటీకి టాలీవుడ్‌లో ఘోర అవమానం



తాజాగా చంద్రముఖి 2 సినిమాలో లారెన్స్ కు జోడీగా నటించిన ఈ అమ్మడు ఒక వైపు మలయాళం మరియు వైపు తమిళ చిత్రాల్లో వరుసగా నటిస్తూ బిజీగా ఉంది కోలీవుడ్ మరియు మాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ బిజీ హీరోయిన్స్ లో మహిమ నంబియర్ ఒకరు అనడంలో సందేహం లేదు. చిన్న వయసులోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి, చాలా తక్కువ సమయంలోనే ఎంతో మంది స్టార్స్ కి జోడీగా నటించి అరుదైన రికార్డ్ ను దక్కించుకున్న ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్ లో ఘోర అవమానం జరిగిందట. తాజాగా చంద్రముఖి 2 సినిమాలో లారెన్స్ కు జోడీగా నటించిన ఈ అమ్మడు ఒక వైపు మలయాళం మరియు వైపు తమిళ చిత్రాల్లో వరుసగా నటిస్తూ బిజీగా ఉంది. త్వరలోనే ఈ అమ్మడు టాలీవుడ్ లో కూడా ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయట. అయితే ఇప్పటికే టాలీవుడ్ నుంచి ఆఫర్ వచ్చినట్లే వచ్చి మిస్ అయిందని మహిమ చెప్పుకొచ్చింది. తాజాగా మహిమ నంబియర్ ఒక చిట్ చాట్ లో... తెలుగులో ఒక యంగ్ స్టార్ హీరో సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఆడిషన్స్, టెస్ట్ షూట్ పూర్తి అయింది. నాలుగు రోజుల రెగ్యులర్ షూట్ కూడా జరిపారు. ఆ తర్వాత షూటింగ్ కు బ్రేక్ ఇచ్చారు. చాలా రోజుల తర్వాత ఆ సినిమా మేనేజర్ ఫోన్ చేసి నన్ను సినిమా నుంచి తగ్గిస్తున్నట్లు చెప్పాడు. మా సినిమాకు ఒక స్టార్ హీరోయిన్ ఓకే చెప్పింది. మా హీరోకి, కథ కి ఆమె సెట్ అనుకుంటున్నామని ఆయన అన్నాడు. అందుకే నిన్ను తప్పిస్తున్నాం అని కూడా చెప్పాడు. ఆయన మాటలు నాకు బాధ ను కలిగించాయి. చాలా అవమానంగా అనిపించింది. ఎంపిక చేసిన నన్ను తొలగించి మరో హీరోయిన్ తో చేయించడం అనేది నన్ను అవమానించడం అనిపించింది అని మహిమ ఆవేదన వ్యక్తం చేసింది. ముందు ముందు టాలీవుడ్ నుంచి ఆఫర్లు వస్తే చేస్తారా అంటూ అడిగిన ప్రశ్నకు తప్పకుండా మంచి పాత్రలు వస్తే ఏ భాషలో అయినా నటించేందుకు సిద్ధం అన్నట్లుగా చెప్పుకొచ్చింది. మరి ఈ క్రేజీ బ్యూటీ ని తెలుగు లో తీసుకు వచ్చే దర్శకుడు, హీరో ఎవరో తెలియాలంటే మరి కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే